RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 139 శుక్రవారం మార్చి 14 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# అవినీతి తిమింగలం

## సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో

**-సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పై ఏసీబీ విచారణ జరిపించాలి**

**-బీఎస్పీ డిమాండ్**

**-లంచం తీసుకోవడంలో అతని స్టైలే వేరు**

**-సబ్సిడీలు తప్పుదారి పట్టాయి**

**కాసులకు కక్కుర్తి పడి డైరీ స్కీమ్**

**-దళారులతో డీల్ కుదుర్చుకొని నేరుగా థర్డ్ పార్టీ అకౌంట్ లోకి**

**- 1కోటి 23లక్షల రూపాయలు నేరుగా థర్డ్ పార్టీ ఏజెన్సీ అకౌంట్ లోకి లబ్ధిదారుల డబ్బులు**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:సిద్దిపేట జిల్లా షెడ్యూల్డ్ క్యాస్ట్ కోపరేటివ్ కార్పొరేషన్ లో ఆర్థిక సంవత్సరం 2023 - 24 లో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా డిప్యూటేషన్ మీద వెటర్నరీ డిపార్ట్మెంట్ నుండి వచ్చి లంచం తీసుకోవడంలో అతని స్టైలే వేరు డబ్బుల కట్టలు లేనిదే ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలోకి అనుమతి లేదు అంటాడు. ఎస్సీలా అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సబ్సిడీలు తప్పుదారి పట్టాయి 202021 లో మాత్రమే అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్ ద్వారాస్తులు స్వీకరించింది. వీటి ద్వారా ఒక లక్ష నుండి ఐదు లక్షల రూపాయల వరకు ప్రభుత్వ సబ్సిడీ బ్యాంకు లోన్ ద్వారా ఈ రుణాలు మంజూరు చేయాలి. కానీ మొదటి రోజు నుండే కాసులకు కక్కుర్తి పడి డైరీ స్క్రీన్ ద్వారా బర్లు మరియు బోర్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆఫ్లైన్ ద్వారా వీటి దరఖాస్తులు స్వీకరిస్తారు. అయితే ఇదే అదునుగా భావించి డైరీ స్కీమ్ నుండి అంటే డైరీలో కేవలం ఒక లక్ష నుండి రెండు లక్షలు మాత్రమే ఉంటుంది. దానిని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లాగిన్ ద్వారా స్కీమ్ చేంజ్ చేసి ఐదు లక్షల రూపాయల వరకు సబ్సిడీ వచ్చే విధంగా దాన్ని చేసి అతనికి అనుకూలంగా ఉన్న దళారులతో డీల్ కుదుర్చుకొని వారితో ఎంటర్ప్రైజెస్ అంటే థర్డ్ పార్టీ ఏజెన్సీలను ఏర్పాటు చేసి, నేరుగా థర్డ్ పార్టీ అకౌంట్ లోకి డబ్బులను చెక్కుల ద్వారా పంపేవారు. సిద్దిపేట ఎస్సీ కార్పొరేషన్ లో దాదాపు 16 థర్డ్ పార్టీ ఏజెన్సీలు ఉన్నాయి. అందులో వొక వ్యక్తి నీ బ్రోకర్ గా పెట్టుకొని ఈ ఏజెన్సీలకు డబ్బులు చెక్కుల ద్వారా పంపించేవారు. అయితే 2020 2021 ఆర్థిక సంవత్సరంలో అప్లై చేసుకున్న లబ్ధిదారులకు నేటికీ కూడా డబ్బులు పడలేదు. దాదాపు 18 కోట్ల రూపాయలు 2020 -2021 సంవత్సరంలో అప్లై చేసుకున్న వారికి విడుదల కావాలి కానీ నేటికీ అవి విడుదల కాలేదు. కానీ శ్రీరామ్ రెడ్డి 2023 -24 చాలా మంది నిరుపేదలను టార్గెట్ చేసి రమేష్ పేరు మార్చాం వ్యక్తి ఇతనికి అప్పగిస్తాడు. ఇతను డైరెక్ట్ గా డీల్ కుదుర్చుకొని ఓకే అంటే ప్రాసెస్ మొదలుపెడతాడు. లేదంటే వాళ్లను బయటికి పంపిస్తాడు. రమేష్ అనే వ్యక్తి ఉదాహరణ వాళ్ళ సొంత బంధువులను కనీసం ఉండడానికి కూడా సరిగా ఇల్లు లేనటువంటి వీళ్ళ సొంత బావమరిదిని ఇతని గ్రామనికి చెందిన వ్యక్తిని ఇతనికి నీకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ ఇప్పిస్తానని చెప్పి అతనిని సిద్దిపేట పట్టణంలోని ఇండియన్ బ్యాంకు వద్దకు తీసుకువచ్చి అతని పైన అకౌంటు ఓపెన్ చేపిచ్చి చెక్ బుక్ తీసుకుని మొబైల్ నెంబర్ మాత్రమే రమేష్ ది పెట్టుకుని ఖాళీ చెక్కుల మీద సంతకాలు తీసుకుని అతనికి తెలియకుండానే దాదాపు 5 లక్షల రూపాయల సబ్సిడీని అతను డ్రా చేశాడు అని ఆ బాధితుడే మొర పెట్టుకున్నాడు. ఇంకా ఇలాంటి బాధితులు ఎంతోమంది ఈ అవతవకాలపైన బీఎస్పీ పార్టీ ఆర్టిఐ ఆక్ట్ వెయ్యగా విస్తు పోయే నిజాయాలు బయటకు వచ్చాయి 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో అప్లై చేసుకున్న వారికి నేరుగా థర్డ్ పార్టీ ఏజెన్సీలకు దాదాపు 1 కోటి 23 లక్షల 40000 రూపాయలు థర్డ్ పార్టీ ఏజెన్సీలకు లబ్ధిదారుల నిధులను మళ్లించారు. ఈ డబ్బులు ఇప్పటి వరకు ఏ ఒక్క లబ్ధిదారులను కూడా చేరలేదు . లబ్ధిదారులకు ఇప్పటికీ కూడా వారికి




యూనిట్ మంజూర అయిందన్న విషయం కూడా వారికి తెలియదు. సిద్దిపేట జిల్లాలో డైరీ యూనిట్ ద్వారా 2023 24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 618 యూనిట్లు సాంక్షన్ అయ్యాయి. వాటి విలువ 865 లక్షల రూపాయలు విడుదల అయినవి. సంవత్సరాల తరబడి ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకు నిధులు మంజూరు కాలేదు. కానీ ఇతనికి డబ్బులు లంచం గా ఇస్తే నేరుగా పని అవుతుంది. పేద ప్రజలను ఆర్థికంగా డెవలప్ చేయడానికి ఏర్పాటు చేసిన ఇలాంటి వారి వల్ల లబ్ధిదారులకు డబ్బులు అందడం లేదు. దీనిపైన ఏసీబీ విచారణ యాంటీ కరప్షన్ బ్యూరోతో విచారణ చేస్తే పూర్తి సమాచారం బయటపడుతుంది అలాగే ఈ థర్డ్ పార్టీ ఏజెన్సీల యొక్క బండారం బయటపడుతుంది ఈ మొత్తం వ్యవహారంలో ఒక సంవత్సరంలోనే దాదాపు 5 కోట్ల రూపాయలు ఈ అధికారి అతని అనుచరులతో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ ఖజానా ను ఖాళీ చేశారు. శ్రీరామ్ రెడ్డి అనే అధికారి దాదాపు 16 థర్డ్ పార్టీ ఏజెన్సీలను సృష్టించి వాటికి నిధులు మళ్లించారు. వీటన్నిటి పైన విచారణ జరిపిస్తే వాటి యొక్క పూర్తి సమాచారం బయటపడుతుంది. 1. 2023 - 24 సంబంధించిన అధికారి యొక్క విధుల నిర్వహణకు సంబంధించిన పూర్తి విచారణ 2. తేదీ 1-7- 2023 నుండి 30-12-2024 వరకు అతని యొక్క ఎంప్లాయ్ మూమెంట్ పైన విచారణ 3. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైన వచ్చిన ఫిర్యాదులు పైన విచారణ 4. 16 థర్డ్ పార్టీ ఏజెన్సీల పైన పూర్తిస్థాయి విచారణ 5. అప్పటి ఆఫీస్ నెంబర్ పర్సనల్ నెంబర్లు మరియు ఫోన్ కాల్ డేటా అతనికి సంబంధించిన బ్యాంకు ట్రాన్స్ఫర్లు అతనికి సంబంధించిన పూర్తి స్థాయిలో విచారణ చేస్తే విస్తు పోయే నిజాలు బయటకు వస్తాయి. 6. సహకరించిన వారి పైన కూడా పూర్తిస్థాయి విచారణ. 7. 16 థర్డ్ పార్టీ ఏజెన్సీ ఎంటర్ప్రైజెస్ లో పైన పూర్తి విచారణ చేస్తే విస్తు పోచే నిజాలు బయటకు వస్తాయని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. 8. లేనిపక్షంలో దీనిపైన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం.



పుల్లూరు ఉమేష్
బీఎస్పీ సిద్దిపేట అధ్యక్షులు
ఎం.ఎ ఎంసీజే - కాకతీయ యూనివర్సిటీ